## ఇండియా జస్టిస్ రిపోర్ట్

ఇండియా జస్టిస్ రిపోర్ట్– 2025ను ఏప్రిల్ 15న విడుదల చేశారు. దీని ప్రకారం దేశంలోని మొత్తం న్యాయమూర్తులు 21,285 మంది ఉన్నారు. జిల్లా కోర్టుల్లో ప్రతి జడ్జిపై సగటున పని భారం ఏడాదికి 2200 కేసులు. అలహాబాద్, మధ్యప్రదేశ్ హైకోర్టుల్లో ప్రతి జడ్జిపై సగటున పని భారం ఏడాదికి 15 వేల కేసులు. హైకోర్టుల్లో న్యాయమూర్తుల ఖాళీలు 33 శాతం. జిల్లా కోర్టుల్లో న్యాయమూర్తుల ఖాళీలు 21 శాతం. మహిళా న్యాయమూర్తుల ఖాళీలు జిల్లా కోర్టుల్లో 38.3 శాతం, హైకోర్టుల్లో 14, సుప్రీంకోర్టులో 6 శాతం ఉంది. దేశంలో ప్రతి 10 లక్షల మంది జనాభాకు కేవలం 15 మంది జడ్జిలు మాత్రమే ఉన్నారు. వాస్తవానికి 50 మంది న్యాయమూర్తులు ఉండాలని 1987లో లా కమిషన్ సిఫారసు చేసింది.

# తీర రేఖ రాష్ట్రాలు - దీవుల రకాలు

## భారతదేశం ఉనికి

**భారత తీరరేఖ** (Coastal Line)

- దేశంలో 9 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలు తీర రేఖను కలిగి ఉన్నాయి.
- 2024, డిసెంబర్ 11న కేంద్ర మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తీర రేఖ పొడవు 11,098.81 కి.మీ పాత తీర రేఖ పొడవు 7516.6 కి.మీ.
- పశ్చిమ తీర రాష్ట్రాల సంఖ్య 5. ఇవి అరేబియా సముద్రంతో తీరాన్ని కలిగి ఉన్నాయి. అవి..

1) **గుజరాత్:** దీని కొత్త తీర రేఖ పొడవు– 234.62 కి.మీ. (పాతది 1214.7 కి.మీ.)
- మొదటి పొడవైన తీర రేఖ రాష్ట్రం.

2) **మహారాష్ట్ర:** దీని కొత్త తీర రేఖ పొడవు– 877.97 కి.మీ. (పాతది 652.6 కి.మీ.)
3) **గోవా:** దీని కొత్త తీర రేఖ పొడవు– 193.95 కి.మీ. (పాతది 101 కి.మీ.)
4) **కర్ణాటక:** దీని కొత్త తీర రేఖ పొడవు– 343.3 కి.మీ. (పాతది 280 కి.మీ.)
5) **కేరళ:** దీని కొత్త తీర రేఖ పొడవు– 600.15 కి.మీ. (పాతది 569.7 కి.మీ.)

- తూర్పు తీర రాష్ట్రాల సంఖ్య 4. ఇవి బంగాళాఖాతంతో తీరాన్ని కలిగి ఉన్నాయి.

1) **తమిళనాడు:** దీని కొత్త రేర రేఖ పొడవు 1068.69 కి.మీ. (పాతది 906.9 కి.మీ.)
- ఇది రెండో పొడవైన తీర రేఖ రాష్ట్రం.

2) **ఆంధ్రప్రదేశ్:** దీని కొత్త తీర రేఖ పొడవు 1053.07 కి.మీ. (పాతది 906.9 కి.మీ.).
- మూడో పొడవైన తీర రేఖ రాష్ట్రం.

3) **ఒడిశా:** దీని కొత్త తీర రేఖ పొడవు 574.71 కి.మీ. (పాతది 476.4 కి.మీ.)
4) **పశ్చిమ బెంగాల్:** దీని కొత్త తీర రేఖ పొడవు 721.01 కి.మీ. (పాతది 157.6 కి.మీ.)

- తీర రేఖను కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు 4. అవి..

1) **అండమాన్ నికోబార్ దీవులు:** దీని కొత్త తీర రేఖ పొడవు 3083.5 కి.మీ. (పాతది 1962 కి.మీ.)
- అత్యధిక పొడవైన తీర రేఖను కలిగి ఉంది.

2) **లక్షదీవులు:** కొత్త తీర రేఖ పొడవు 144.5 కి.మీ. (పాతది 132 కి.మీ.)
3) **పుదుచ్చేరి:** కొత్త తీర రేఖ పొడవు 42.65 కి.మీ. (47 కి.మీ.)
4) **డామన్, డయ్యూ, దాద్రానగర్ హవేలి:** కొత్త తీర రేఖ పొడవు 54.38 కి.మీ. (పాతది 42.5 కి.మీ.)

- తీర రేఖను అత్యంత వేగంగా పెరిగిన రాష్ట్రాలు
  1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
  3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్
- పుదుచ్చేరి 42.6 కి.మీ. అతి తక్కువ తీర రేఖ గల ప్రాంతం
- దేశంలో తీర రేఖపై గల జిల్లాలు 73.
- మూడు సముద్రాల సరిహద్దు లేదా తీర రేఖ (బంగాళాఖాతం, అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం) కలిగిన రాష్ట్రం– తమిళనాడు

## దీవులు (Islands)

- నాలుగు వైపులా నీటితో ఆవరించి ఉన్న భూమిని దీవి అంటారు.
- బంగాళాఖాతంలోని అండమాన్ నికోబార్ ద్వీప సముదాయంలో 572 ద్వీపాలు, అరేబియా సముద్రంలోని లక్షద్వీప్ సముదాయంలో దాదాపు 36 ద్వీపాలు ఉన్నాయి (ఎన్‌సీఈఆర్‌టీ XI టెక్స్‌బుక్ ప్రకారం).
- కేంద్ర హోం శాఖ 2020–21 రిపోర్ట్ ప్రకారం దేశంలో మొత్తం 1382 దీవులున్నాయి.
- దీవులు నాలుగు రకాలు. అవి..

1) **ఖండ సంబంధ దీవులు** (Continental Islands): నిజానికి భూమిపై ఉన్న అన్ని ఖండాలు దీవులే.
- ఖండాల కంటే విస్తీర్ణంలో చాలా తక్కువగా ఉండి చుట్టూ నీరు ఉన్న ప్రాంతాలను/ భూ భాగాలను దీవులు అంటారు.
- వేల సంవత్సరాల క్రితం భూమిపై తక్కువ ఉష్ణోగ్రత వల్ల నీరు మంచు రూపంలో ఉండి సముద్ర మట్టాలు చాలా తక్కువ స్థాయిలో ఉండేవి. భూ తాపం (గ్లోబల్ వార్మింగ్) వల్ల భూమిపై మంచు కరగడంతో సముద్ర మట్టాలు పెరిగి ఖండాంతర అంచుల్లో భూ భాగాల చుట్టూ నీరు చేరి దీవులు ఏర్పడ్డాయి. వీటినే 'ఖండ




సంబంధ దీవులు' అంటారు.
- అలాగే ఖండ చలనం వల్ల కూడా ఖండాల నుంచి భూ భాగాలు విడిపోయి దీవులుగా ఏర్పడ్డాయి.

**ఉదా:** ఎ. గ్రీన్‌లాండ్– ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దీవి.
- బి. న్యూగినియా దీవి– ప్రపంచంలోనే రెండో పెద్ద దీవి.
- సి. బోర్నియా దీవి– ప్రపంచంలోనే మూడో పెద్ద దీవి.
- బోర్నియా దీవిని ఇండోనేషియా, మలేషియా, బ్రూనై దేశాలు పంచుకుంటున్నాయి.

2) **సముద్ర సంబంధ దీవులు** (Oceanic Islands)
- సముద్ర గర్భంలోని భూతలం నుంచి అగ్నిపర్వత పేలుళ్ల వల్ల లావా బయటకు వచ్చి గట్టి పడి సముద్ర ఉపరితలాన్ని చీల్చుకొని బయటకు రావడంతో సముద్ర సంబంధ దీవులు లేదా అగ్నిపర్వత దీవులు ఏర్పడతాయి.

**ఉదా:** ఎ. హవాయి దీవులు (యూఎస్ఏ). పసిఫిక్ మహాసముద్రంలో

బి. ఐస్‌లాండ్– ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అగ్నిపర్వత దీవి.

3) **ఉష్ణమండల ప్రాంత దీవులు** (Tropica Islands)
- వీటినే పగడపు దీవులు (Coral Islands) అని కూడా పిలుస్తారు.
- సముద్రాల్లో కోటానుకోట్ల కొలది గుంపులుగా నివసించే చిన్న జీవులు 'ప్రవాళాలు (Corals)'. వీటి మెత్తటి శరీరాన్ని శత్రువుల బారి నుంచి కాపాడుకోవడానికి కాల్షియం కార్బోనేట్ ($Caco_3$) లేదా లైమ్‌స్టోన్ (సున్నపురాయి)ను స్రవించగా వాటి శరీరం చుట్టూ గట్టి కర్పరాలు ఏర్పడతాయి.
- కోట్ల కొలది గుంపులుగా నివసించడం వల్ల చనిపోయిన తర్వాత వాటి కర్పరాలు గుంపులుగా పోగుపడి గట్టి నిర్మాణాలు ఏర్పడతాయి. వీటిని 'ప్రవాళ భిత్తికలు (Coral Reefs)' అంటారు.
- ఈ ప్రవాళ భిత్తికలు కాలక్రమేణా ప్రవాళాల వల్ల ఎత్తు పెరిగి సముద్ర ఉపరితలాన్ని చేరుకుని దీవులుగా మారతాయి. వీటినే పగడపు దీవులు అంటారు.
- ఉంగరపు ఆకారంలో ఏర్పడిన పగడపు దీవులను అటోల్ (Atoll) అంటారు.
- పగడపు దీవులకు ఉదా: 1) లక్షదీవులు 2) మాల్దీవులు 3) ఫిజి దీవులు 4) టోంగా, నౌరు దీవులు
- ప్రపంచంలోనే అతి పొడవైన, పెద్ద ప్రవాళ భిత్తిక 'గ్రేట్ బారియర్ రీఫ్'. దీని పొడవు 2300 కి.మీ. తూర్పు ఆస్ట్రేలియాలోని ఈశాన్య దిక్కున క్వీన్స్‌లాండ్ దగ్గర గల కోరల్ సముద్రంలో ఏర్పడింది.
- ప్రవాళాలు నివసించే ప్రాంతాల్లో సగటు సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రతలు $24^0C$ కంటే ఎక్కువగా ఉండాలి. ఇది కేవలం ఉష్ణమండల సముద్రాల్లో మాత్రమే సాధ్యం. అలాగే సముద్ర లోతు 200 మీటర్ల కంటే తక్కువగా ఉండాలి. సూర్యరశ్మి లభ్యత ఉండాలి. సముద్ర లవణీయత మధ్యస్తంగా ఉండాలి.

4) **పర్వతోద్భవ ద్వీపాలు**
- ముడత పర్వతాల నిర్మాణ ప్రక్రియలో భాగంగా సముద్ర భాగంలో విస్తరించినపుడు ఇలాంటి ద్వీప తోరణాలు (Archipelago) ఏర్పడతాయి.

**ఉదా:** ఇండోనేషియా ద్వీపాలు, జపాన్ ద్వీపాలు, అండమాన్ నికోబార్ ద్వీపాలు.
- గొలుసు రూపంలో ఏర్పడ్డ దీవుల సముదాయాలను 'ఆర్చిపెలాగో' పదం గ్రీకు భాష నుంచి వచ్చింది.
- ప్రపంచంలో అతిపెద్ద ఆర్చిపెలాగో ఇండోనేషియా (13,500 దీవులు).

## అండమాన్ నికోబార్ దీవులు

- కొనసాగింపుగా బంగాళాఖాతంలో ఏర్పడిన ద్వీప సముదాయాలే అండమాన్ నికోబార్ ద్వీపాలు.
- ఈ ద్వీపాల్లో బారెన్, నార్కొండం అగ్నిపర్వతాలతో పాటు భారతాంగ్ అనే బురదను స్రవించే అగ్నిపర్వతం కూడా ఉంది.
- అండమాన్ నికోబార్ దీవుల్లోని మొత్తం దీవుల సంఖ్య సుమారు 572. వీటి మొత్తం విస్తీర్ణం 8249 కి.మీ.$^2$ మొత్తం దీవుల్లో 38 మాత్రమే నివాసయోగ్యంగా ఉన్నాయి.
- ఈ దీవులు బంగాళాఖాతంలో, అండమాన్ సముద్రం కలుసుకునే ప్రాంతంలో ఉన్నాయి.
- ఇవి భారతదేశ అతిపెద్ద ద్వీప సముదాయం (ఆర్చిపెలాగో)
- ఉనికి రీత్యా అండమాన్ అండ్ నికోబార్ $6^0\ 45'$ నుంచి $14^0$ ఉత్తర అక్షాంశాల మధ్య, $94^0\ 15'$ తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నాయి.
- ఇవి శాండ్‌స్టోన్, లైమ్‌స్టోన్, షీల్డ్ శిలలతో ఏర్పడి ఉన్నాయి. అలాగే సరళారేఖాకృతిలో లేదా కొద్దిగా అర్ధచంద్రాకృతిలో విస్తరించి ఉన్నాయి.
- అండమాన్, నికోబార్ దీవుల్లో పెద్ద దీవి మధ్య అండమాన్ (1523 కి.మీ.$^2$).
- చిన్న దీవి 1) కర్బూ (0.3 కి.మీ.$^2$), 2) రాస్.
- అత్యంత ఉత్తరాన ఉన్న దీవి ప్రెపారిస్
- అత్యంత దక్షిణాన ఉన్న దీవి గ్రేట్ నికోబార్
- సున్నపురాయి దీవులు
  1) అండర్‌సన్ 2) ఇంటర్ వ్యూ
- అండమాన్ నికోబార్ దీవులు రెండు రకాలు.
  1) అండమాన్ దీవులు 2) నికోబార్ దీవులు

**అండమాన్ దీవులు**

- ఇవి ఉత్తర అక్షాంశం నుంచి $14^0$ ఉత్తర అక్షాంశం, $92^0$ తూర్పు రేఖాంశం నుంచి $93^0$ తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నాయి.
- వీటి విస్తీర్ణం 6596 కి.మీ.$^2$
- వీటిని ప్రధానంగా నాలుగు భాగాలుగా విభజించవచ్చు.

ఎ) **ఉత్తర అండమాన్ దీవి:** అండమాన్ నికోబార్ దీవుల్లో ఎత్తయిన శిఖరం సాడిల్ శిఖరం (738 మీ.). ఇది ఉత్తర అండమాన్ దీవిలో ఉన్న హరియత్ పర్వతాల్లో ఉంది.
- విలుప్త అగ్నిపర్వతం (Dormant Volcano) అయిన నార్కొండం ఉత్తర అండమాన్ దీవికి దగ్గరగా తూర్పు దిక్కున ఉంది.
- అండమాన్, నికోబార్ దీవుల్లో రెండో అతిపెద్ద దీవి ఉత్తర అండమాన్ (1375 కి.మీ.$^2$).

బి) **మధ్య అండమాన్:** ఇది భారతదేశ దీవులన్నింటిలో అతిపెద్ద దీవి (1536 కి.మీ.$^2$). అండమాన్ నికోబార్ ద్వీపాల్లో పెద్దది.
- భారతదేశంలో, దక్షిణాసియాలో క్రియాశీలకంగా ఉన్న ఏకైక అగ్నిపర్వతం అయిన బారెన్ (Barren) మధ్య అండమాన్ దీవికి సమీపంలో ఉంది.

సి) **దక్షిణ అండమాన్:** అండమాన్ నికోబార్ రాజధాని పోర్ట్ బ్లెయిర్ దక్షిణ అండమాన్ దీవిలో ఉంది. దీనిలో ఎత్తయిన శిఖరం కోయాబ్ (460 మీ.)
- చారిత్రక ప్రసిద్ధి చెందిన కాలాపానీ జైలు (అండమాన్ సెల్యులార్ జైలు) ఇక్కడే ఉంది.
- అండమాన్, నికోబార్ ద్వీప సముదాయంలో అత్యధిక జనాభా కలిగిన ద్వీపం దక్షిణ అండమాన్.

డి) **లిటిల్ అండమాన్:** దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ మధ్య డంకన్ పాసేజ్ (Duncan Passage) ఉంది.

2) **నికోబార్ దీవులు:** ఉనికి రీత్యా నికోబార్ దీవులు $6^0\ 45'$ నుంచి $10^0$ ఉత్తర అక్షాంశాల మధ్య, $92^0$ నుంచి $94^0$ తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నాయి.
- నికోబార్ మొత్తం దీవుల సంఖ్య 22 (1653 కి.మీ.$^2$).
- నికోబార్ దీవుల్లో అతిపెద్ద దీవి గ్రేట్ నికోబార్ (1045 కి.మీ.$^2$)
- అతిచిన్న దీవి 'పులోమిలో (1.3 కి.మీ.$^2$)'. ఇది గ్రేట్ నికోబార్, లిటిల్ నికోబార్ దీవుల మధ్య విస్తరించి ఉంది. దీనికి దగ్గరలోనే 'కచల్ దీవి' విస్తరించి ఉంది.
- నికోబార్ దీవుల్లో ఎత్తయిన శిఖరం 'తుల్లియర్ శిఖరం (642 మీ.)'. ఇది గ్రేట్ నికోబార్ దీవుల్లో ఉంది.
- నికోబార్ దీవులు రెండు రకాలుగా ఉన్నాయి.
  1) కార్‌నికోబార్ 2) గ్రేట్ నికోబార్


**కార్‌నికోబార్ దీవులు:** కార్‌నికోబార్, లిటిల్ అండమాన్ దీవులకు మధ్య $10^0$ చానల్ ఉంది.

**గ్రేట్ నికోబార్ దీవులు:** వీటిని 'లా హెంచింగ్ దీవులు' అని కూడా పిలుస్తారు.
- మొత్తం భారతదేశ దక్షిణాగ్రం ఇందిరా పాయింట్ (పిగ్మాలియన్ పాయింట్) గ్రేట్‌నికోబార్ దీవిలో ఉంది.
- భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారత భూభాగం గ్రేట్ నికోబార్ దీవి.
- 2004, డిసెంబర్ 26న హిందూ మహాసముద్రపు సునామీ వల్ల తీవ్ర విపత్తుకు గురైంది గ్రేట్ నికోబార్ దీవి.
- దేశంలో అత్యంత దక్షిణాన ఉన్న గ్రేట్ నికోబార్ బయోస్ఫియర్ రిజర్వ్ భారత్‌లోని 18 బయోస్ఫియర్ రిజర్వుల్లో ఒకటిగా ఉంది.
- ఈ రిజర్వ్‌ను యునెస్కో 2013, మే 31న ప్రపంచ బయోస్ఫియర్ రిజర్వ్‌లలో ఒకటిగా గుర్తించింది.

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్
9966330068



## పుస్తక సమీక్ష




పీజీ చేసిన తర్వాత పీహెచ్‌డీలో అడ్మిషన్ పొందిన విద్యార్థికి అంటే రీసెర్చ్ స్కాలర్‌కు పీహెచ్‌డీలో ఎక్కడ మొదలు పెట్టాలి? ఎలా పూర్తి చేయాలి? అనే గందరగోళంలో ఉంటాడు. ముఖ్యంగా ఎలాంటి అంశంపై రీసెర్చ్ చేయాలి. రీసెర్చ్‌లో ఏయే పద్ధతులు ఉపయోగించాలి? శాంపిల్ ఎలా సేకరించాలి? ప్రశ్నలు ఎలా తయారు చేసుకోవాలి? సెమినార్స్ ఎలా విశదీకరించాలి? ఇలా మదిలో ఎన్నో సందేహాలతో పీహెచ్‌డీ స్కాలర్ ఏం చేయాలో అర్థం కాదు. వాటన్నింటికి సమాధానంగా ఎన్నో సంవత్సరాలు గైడ్‌గా, ప్రొఫెసర్‌గా ఆర్‌బీఐ చైర్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం CESSలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్ ఇంద్రకాంత్ 'మై ఎక్స్‌పీరియన్స్ ఇన్ రీసెర్చ్' పేరుతో ఒక పుస్తకం విడుదల చేశారు. ఈ పుస్తకం పీహెచ్‌డీలో ప్రవేశించిన వారికి చాలా ఉపయుక్తంగా ఉంటుంది. పుస్తకం ధర రూ. 225.